క్లుప్తంగా

నిధులు మంజూరు చేయాలి



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని కంఠం గ్రామం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు, గ్రామస్తులు కోరారు. ఈమేరకు వారు శనివారం పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పురన్‌రెడ్డి ఉన్నారు.

పేదలకు ఇళ్లు ఇవ్వాలి

మాక్లూర్: విద్య, వైద్యరంగానికి ప్రాధాన్యత ఇస్తూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ధర్మ సమాజ్‌పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసీల్దార్ శేఖర్‌కు వినతిపత్రం అందించారు. ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, నాయకులు కిషన్, రమేష్, గంగాధర్, కన్షీరాం, సతీష్, శ్రీకాంత్, శ్రీహరి, మహేష్, భూమేష్, అరుణ్, పద్మారావు పాల్గొన్నారు.

జీవన భృతి అందించండి

ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు జీవన భృతి అందించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యాదర్శి దేవారం డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం పట్టణంలో ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో వారు ప్రచారం నిర్వహించారు. హామీల అమలు కోసం ఈనెల 2న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు కిషన్, నజీర్, శ్రీను, అరవింద్, మనోజ్, దయాళ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలో..

బోధన్‌రూరల్: పట్టణంలో శనివారం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం (ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలకు 12వేల జీవనభృతి అమలు కోసం ర్యాలీ, ధర్నా చేపట్టారు. తహసీల్దార్ విఠల్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కమిటీ సభ్యులు సీతారాం, నాయకులు పీరాజీ, కబీర్ ఖాన్, పోశెట్టి, సాయిలు, పడాల శంకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

327యూనియన్‌లో చేరిక



ఆర్మూర్‌టౌన్: విద్యుత్‌శాఖ 327 యూనియన్‌లో శనివారం తిమ్మపూర్ లైన్‌మన్ రాంచందర్, గుమ్మిర్యాల లైన్‌మన్ అష్రాఫ్ షరీఫ్ చేరారు. యూనియన్ ఎన్‌పీడీసీఎల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాల్, పీజీ గంగాధర్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సల్లశ్రీనివాస్ యాదవ్, చందర్‌నాయక్ పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

బోధన్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వారు ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి యేశాల గంగాధర్, నాయకులు రాంపటేల్, షేక్‌నజీర్, సాయమ్మ, గోపాల్ గౌడ్, రాకేష్ వర్మ, శంకర్, సాయిలు, లక్ష్మణ్, సవిత, లక్ష్మి, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ తనిఖీ

రెంజల్(బోధన్): మండలంలోని నీలాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును శుక్రవారం అర్ధరాత్రి తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇసుక అక్రమ రవాణా జరుగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమ్మార్సై రవి, సిబ్బంది ఉన్నారు.

స్వయంపాలన దినోత్సవం



వేల్పూర్: మండలంలోని కుకునూర్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఎస్సెస్సీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం హరిచరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పది అంశాల ఆమోదం

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ బల్దియాలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో 10 ఎజెండా అంశాలు ఆమోదం పొందినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నుంచి మంజూరైన రూ. 58లక్షలతో పట్టణంలో పలు అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని సమావేశంలో సభ్యులు తీర్మాణం చేశారు. కమిషనర్ వెంకట నారాయణ, కౌన్సిలర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బజార్‌కు మోక్షం

- ఆర్మూర్ పట్టణంలోని మడిగెలకు టెండర్ల ఆహ్వానం
- హర్షం వ్యక్తం చేస్తున్న కూరగాయల వ్యాపారులు



ఆర్మూర్ రైతుబజార్



రైతుబజార్‌లో నిర్మించిన మడిగెలు

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని వీక్లీ బజార్‌లోగల రైతు బజార్ వ్యాపార సముదాయలకు ఎట్టకేలకు మున్సిపల్ కమిషనర్ రాజు చొరవతో మోక్షం లభించనుంది. గత రెండు సంత్సరాలుగా నిరుపయోగంగా మారిన రైతు బజార్ ప్రాంగణంలో త్వరలో వ్యాపార సముదాయాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ఇటీవల దుకాణ సముదాయాలకు టెండర్‌ల్ల సైతం నిర్వహించారు. దీంతో కూరగాయల వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

2018లో శంకుస్థాపన..

ఆర్మూర్ వీక్లీ బజార్‌లో కూరగాయాలు, మాంస విక్రయ సముదాయానికి 2018 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కాగ టీయూ ఎఫ్ఐడీసీ రూ. 2.75కోట్ల నిధులతో ఏ బ్లాక్‌లో 36 మడిగెలను, బీ బ్లాక్‌లో 22 మడిగెలు నిర్మించారు. నిర్మాణం పూర్తియినప్పటికీ గత రెండు సంవత్సరాలుగా వ్యాపార సముదాయం వివిధ కారణాల వల్ల నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం మున్సిపల్ శాఖ మడిగెలను కేటాయించడానికి టెండర్లకు ఆహ్వానం పలకడంతోపాటు ఈనెల 5న మున్సిపల్ కార్యాలయంలో మడిగెల అద్దె వేలం నిర్వహించనున్నారు. ఆసక్తిగల వ్యాపారదారులు మున్సిపల్‌శాఖకు రూ. 20వేలను నాన్ రిఫండబుల్ డిపాజిట్ కింద డీడీ రూపంలో ఈనెల 4లోపు చెల్లించాలి. అలాగే డిపాజిట్‌దారులు మాత్రమే వేలంలో పాల్గొనాలి. వేలంలో మడిగెలను దక్కించుకున్న వారు మూడు నెలల అద్దెను అడ్వాన్సుగా డీడీ రూపంలో చెల్లించాలి. వేలం పొందిన వ్యక్తి ప్రతినెల 5లోగా అద్దెను చెల్లించాలి. మూడు నెలల అద్దెలు చెల్లించని వారి అగ్రిమెంట్‌ను రద్దు చేసి తిరిగి వేలం వేయబడుతుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం అద్దె రానిచో వేలంను రద్దు చేసి తిరిగి నిర్వహించనున్నారు. కాంట్రాక్ట్‌దారులు రూ.100 స్టాంప్ కాగితలపై అగ్రిమెంట్ నిబంధనలకు లోబడి ఉంటామని సంతకం చేసి వారంలోపు కార్యాలయంకు సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు.

నిబంధనలు పాటించాలి..



రైతు బజార్ వ్యాపార సముదాయల అద్దె వేలంలో పాల్గొనేవారు మున్సిపాల్ శాఖ నిబంధనలు పాటించాలి. మొత్తం 58 మడిగెలకు గాను 25మంది డీడీలు చెల్లించారు. ఈనెల 4న సాయంత్రం 5గంటల లోపు డీడీలు సమర్పించిన వారికే వేలంలో పాల్గొనే అర్హత ఉంది.

–రాజు, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



కోటగిరి కేజీబీవీలో బియ్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

సాక్షి నెట్‌వర్క్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ అంకిత్ మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, వసతిగృహాలను స్థానిక అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఈమేరకు శనివారం కోటగిరి, రుద్రూర్ మండలాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థలను అదనపు కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. విద్యార్థులకు కోసం చేస్తున్న వంటలను పరిశీలించారు. భోజన ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. రుద్రూర్‌లో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీని పరిశీలించారు. అలాగే ఆర్మూర్‌లోని విద్యాసంస్థలను మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. పోతంగల్ జెడ్పీహెచ్ఎస్‌ను తహసీల్దార్ మల్లయ్య, ఎంఈవో శంకర్ సందర్శించారు. బోధన్‌లో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, ఇన్‌చార్జి ఉపాధ్యాయులతో తహసీల్దార్ విఠల్, ఎంఈవో నాగయ్య, ఎంపీడీవో బాల గంగాధర్ సమవేశం నిర్వహించారు. మధ్యాహ్న బోజన పథకం అమలు ప్రక్రియలో ప్రభుత్వం మార్గదర్శకాలను వివరించారు. రెంజల్ మండలం దూపల్లి హైస్కూల్‌లో మ ధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్ పరిశీలించారు. ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవో రవి, ఎంపీవో గౌస్‌మొయినొద్దీన్, తహసీల్దార్ కృష్ణ పరిశీలించారు.ఆలూర్‌లో ఎండీఎం ఏజెన్సీ నిర్వాహకులతో ఎంఈవో నరేందర్ సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు జారీ చేశారు.

తప్పులు లేకుండా నమోదు చేయాలి



పెర్కిట్(ఆర్మూర్): సమగ్ర సర్వే వివరాలను తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆలూర్ తహసీల్దార్ రమేష్ ఆపరేటర్లకు సూచించారు. మండల కేంద్రంలో చేపట్టిన ఆన్‌లైన్ నమోదు కేంద్రాన్ని తహసీల్దార్ శనివారం పరిశీలించారు. నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో ఇప్పటి వరకు 86శాతం వివరాలను ఆన్‌లైన్ చేసినట్లు తహసీల్దార్ వెల్లడించారు. కార్యదర్శులు రాజలింగం, నాజీర్, నవీన్, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ఇటీవలే నిర్వహించిన సమగ్ర సర్వే డాటా ఎంట్రీ అన్‌లైన్‌లో చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. ఆన్‌లైన్‌లో డాట ఎంట్రీ శనివారం 70శాతం పూర్తయిందని ఆయన పేర్కొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



బోధన్‌లో మాట్లాడుతున్న న్యాయమూర్తులు

బోధన్‌టౌన్/బోధన్: బోధన్ కోర్టులో డిసెంబర్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐదవ అదనపు న్యాయమూర్తి రవికుమార్ అన్నారు. బోధన్ కోర్టులో శనివారం డివిజన్‌లోని పోలీసు అధికారులతో వారు సమావేశం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ.. జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయాలని పోలీసులను ఆదేశించారు. కేసుల పరిష్కారానికి ఇరు వర్గాలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు అజయ్‌కుమార్, సాయి శివ, పట్టణ సీఐ వెంకటనారాయణ, ఎక్సైజ్ సీఐ పవన్‌గౌడ్, ఎస్సైలు ఉన్నారు.

జీవన్‌రెడ్డి వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి



నందిపేట్(ఆర్మూర్): సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, నాయకుడు వినయ్‌రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలో జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మతో కాంగ్రెస్ నేతలు శవయాత్ర నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి మాట్లాడుతూ.. జీవన్‌రెడ్డి అనుచిత వాఖ్యలను వెంటనే ఉపసంహరించకుంటూ, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంద మహిపాల్, లక్ష్మన్‌గౌడ్, అశోక్‌గౌడ్, దశగౌడ్, జాకీర్, కిష్టగౌడ్, బైండ్ల ప్రశాంత్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు జాతీయస్థాయికి ఎదగాలి



ఆర్మూర్‌టౌన్: క్రీడాకారులు పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎదగాలని కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి అన్నారు. పట్టణంలో కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి జూనియర్ మహిళ హ్యాండ్‌బాల్ పోటీలను శనివారం ఆయన తిలకించారు. అంతకుముందు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను, ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను, మైదానాన్ని ఆయన పరిశీలించి, మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, గంగామోహన్‌చక్రు, సాద సురేష్, గంగారెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం





ఆర్మూర్‌లో సీఎం వీడియో కాన్ఫరెన్సును వీక్షిస్తున్న కాంగ్రెస్ నాయకులు, అధికారులు.. నందిపేటలో..



నాగాపూర్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, రైతులు

సాక్షి నెట్‌వర్క్ : రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శనివారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో రైతు పండుగను పార్టీ శ్రేణులు, రైతులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల సమక్షంలో రైతు పండుగ సంబురాలు నిర్వహించగా.. కార్యక్రమాన్ని స్థానిక రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు, కాంగ్రెస్ నేతలు హాజరై, వీక్షించారు. అనంతరం పలు గ్రామాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు రైతులు, కాంగ్రెస్ నేతలు క్షీరాభిషేకం నిర్వహించారు. రైతు రుణమాఫీ, సన్న రకం వడ్లకు బోనస్ చెల్లింపు, రైతు బీమా పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రైతుల ఆదరణ పొందుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో..



డొంకేశ్వర్‌లో..



రుద్రూర్‌లో..

రెగ్యులర్ చేయాలి

నవీపేట/వర్ని/రుద్రూర్: తమను రెగ్యులర్ చేసి, సమస్యలను పరిష్కరించాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం నవీపేట మండలంలోని మోకన్‌పల్లి గ్రామంలోని కేజీబీవీ ఉద్యోగులు పాఠశాల ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అలాగే కోటగిరి మండల కేంద్రంలో, వర్ని మండల కేంద్రంలో ఉద్యోగులు నిరసన చేపట్టారు. తమకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఒకరి ఆత్మహత్య

బోధన్‌రూరల్: సాలూర మండలంలోని మందర్న గ్రామానికి చెందిన వాగ్మారే రాహుల్ (26) పిల్లలు పుట్టడం లేదని ఆత్మహత్యకు పాల్పడినట్లు బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి శనివారం తెలిపారు. రాహుల్‌కు మహారాష్ట్రకు చెందిన కల్పన అనే మహిళతో ఏ డేళ్ల క్రితం వివాహం కాగా.. ఇప్పటికీ పిల్లలు పుట్టలేదు. దీంతో మనస్తాపం చెంది శుక్రవారం ఆయన ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. గ్రామ శివారులోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈమేరకు భార్య ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బోధన్‌లో చోరీ

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ఆచన్‌పల్లి కాలనీలో తాళం వేసిన ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి చోరీ చేశారు. సీఐ నారాయణ శనివారం తెలిపిన వివరాలు ఇలా.. ఆచన్‌పల్లి కాలనీలో నివాసం ఉంటున్న తడబోయిన ఎల్లమ్మను ఈనెల 28న శక్కర్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న కొడుకు శంకర్ తన ఇంటికి తీసుకెళ్లాడు. శనివారం ఉదయం కాలనీవాసులు చోరీని గమనించి వారికి సమాచారం అందించారు. వెంటనే వారు ఇంటికి వెళ్లి చూడగా, బీరువాలో ఉన్న 5తులాల బంగారం, 40 తులాల వెండి పట్టగోలుసులు, రూ. 5వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈమేరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పలువురిపై కేసు నమోదు

ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట గ్రామం శివారులో ఉన్న స్ప్రింగ్ హోటల్ వద్ద గ్రామానికి చెందిన కొంతమంది యువకులు వెయిటర్‌తో గొడవపడ్డారు. ఈ గొడవ కాస్త హోటల్‌పై దాడికి దారితీసింది. మరికొందరు అక్కడికి వచ్చి హోటల్‌లోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. హోటల్ యజమానిని చితకబాదారు. సమాచారం అందుకున్న ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని సీసీ పుటేజీల ఆధారంగా పలువురు యువకులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

సంక్షిప్తం

కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

ఆర్మూర్: కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆరేపల్లి సాయిలు పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు శ్రీనివాస్, మంగ, మోహన్, నగేష్, హలీమ్ తదితరులు పాల్గొన్నారు

పదవీవిరమణ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు నాగయ్య పదవీ విరమణ పొందగా శనివారం ఉపాధ్యాయులు సన్మానించారు. హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటరమణ చారి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని ఓ బాధిత కుటుంబానికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం బీజేపీ నాయకులు అందజేశారు. నాయకులు గద్దె రవీందర్, అరుట్ల రమేష్ చెక్కును అందజేశారు.

బీమా చెక్కు..

మాక్లూర్: మండలంలోని కల్లేడి గ్రామానికి చెందిన ఉమ్మెడ చిన్నగంగారాం ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. ఆయన మాక్లూర్ సొసైటీలో రుణం తీసుకున్నందున అతని పేరుపై ఇన్సూరెన్స్ ఉండటంతో శనివారం జేపీఏ ఇన్సూరెన్స్ రూ.100000చెక్కును అతని కుటుంబ సభ్యులకు చైర్మన్ బూరోల్ల అశోక్ అందజేశారు. గుండారం శేఖర్, కార్యదర్శి బి ప్రవీణ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఆర్మూర్‌టౌన్: పట్టణ శివారులోని గురుకుల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం పూర్ణచందర్‌రావు తెలిపారు. ఈసందర్భంగా శనివారం ఎంపికైన విద్యార్థులు ఆధ్య, అఖిలేష్‌ను వైస్ ప్రిన్సిపాల్ సాయన్న, దయల్, వ్యాయమ ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్, రాజేందర్, నరేష్ అభినందించారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

బాల్కొండ: మండల కేంద్రంలోని క్రిష్ణవేణి పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు వివిధ ప్రదర్శనలు చేపట్టారు. ప్రిన్సిపాల్ విజయ్, డైరెక్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వాలీబాల్ జట్టుకు ఆర్థికసాయం

కమ్మర్‌పల్లి: ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనే కమ్మర్‌పల్లి వాలీబాల్ జట్టుకు స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంకెట రవి, గ్రామశాఖ అధ్యక్షుడు నిమ్మ రాజేంద్రప్రసాద్ రూ. 10వేలు అందజేశారు.

ఆధ్యాత్మికం..

భక్తిశ్రద్ధలతో గంగాహారతి



రెంజల్(బోధన్): కార్తీక మాసం చివరి శనివారం సందర్భంగా శనివారం కందకుర్తి త్రివేణి సంగమ పుష్కరక్షేత్రంలోని లోకమాత అహల్యాబాయి హోల్కర్ ఘాట్‌లో గంగాహారతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కమల లక్ష్మీ, ఇప్పకాలయ హరిదాస్ మహారాజ్, సామాజిక సమరత వేదిక అధ్యక్షుడు అప్పాల ప్రసాద్‌జీ, సీతారాం త్యాగి మహారాజ్, యోగేష్, భైరిభత్రి రమేష్, హ్యన్మంతరావ్ పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయం ఆవరణలో శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. దాతలు సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని సంతాన నాగమ్మ ఆలయ 18వ వార్షికోత్సవం శనివారం ఆలయ కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	ఉక్కు సత్యాగ్రహం(తెలుగు)-10.30 ఝాన్సీ ఐపీఎస్(తెలుగు)-1.30 మోనా-2 (ఇంగ్లీష్)-4.50 7.15 9.40
స్క్రీన్-2 –	రోటి కపడా రొమాన్స్ (తెలుగు) - 12.05 6.15 భైరతి రణగల్ (తెలుగు) - 3.20 9.30
స్క్రీన్-3 –	కేశవ చంద్ర రమావత్ (కేసీఆర్) -తెలుగు- 12.50 లక్కీభాస్కర్ (తెలుగు) - 3.45 7.00 జీబ్రా (తెలుగు) - 10.15
స్క్రీన్-4 –	అమరన్(తెలుగు)-11.20 2.50 6.20 9.50

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అమరన్(తెలుగు)-10.25 భైరతి రణగల్(తెలుగు)-1.30,7.35 రోటి కపడా రొమాన్స్ - 4.30 10.30
స్క్రీన్-3	మోనా-02(ఇంగ్లీష్ 3డీ)-11.00, 7.35,10.30 ఇష్క్(తెలుగు)-1.30 రోటి కపడా రొమాన్స్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ - 12.00 , 7.00, 10.30 - భైరతి రణగల్(తెలుగు)-4.05
స్క్రీన్-2	మోనా-2(3డీ ఇంగ్లీష్)-11.00,1.25, 6.45, 9.10 కేశవ చంద్ర రమావత్(కేసీఆర్) 3.50
స్క్రీన్-3	ఝాన్సీ ఐపీఎస్(తెలుగు)-10.25 ఫస్ట్ కేస్ ఆఫ్ ఉద్వేగం(తెలుగు)-1.45 భైరతి రణగల్(తెలుగు)-4.30 లక్కీ భాస్కర్(తెలుగు)-7.25 జీబ్రా(తెలుగు)- 10.40
స్క్రీన్ -4	కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-10.05 రోటి కపడా రొమాన్స్(తెలుగు) -1.00,7.15 ఉక్కు సత్యాగ్రహం(తెలుగు)-4.15 భైరతి రణగల్(తెలుగు)-10.30
లలితామహల్	భైరతి రణగల్(తెలుగు)
దేవి	జీబ్రా(తెలుగు)-11.15,6.15 మెకానిక్ రాకీ (తెలుగు)-2.15,9.15
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	ఇష్క్ (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,300	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	71,317		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

ఆహార కల్తీపై చైతన్య సదస్సు

రుద్రూర్: మండల కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో వినియోగదారులను చైతన్యవంతులను చేసే కార్యక్రమంలో భాగంగా ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శుక్ర, శనివారాల్లో ఆహార కల్తీపై సదస్సు నిర్వహించారు. వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ.. ఆహార కల్తీపై వినియోగదారులు చైతన్యవంతులు కావాలని, బాధితులు నష్టపరిహారం పొందేందుకు వినియోగదారుల రక్షణ చట్టం 2019 ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఫుడ్ సైన్స్ కళాశాల డీన్ కల్పన, సీసీఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్, ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలల బంద్ ప్రశాంతం

ఆర్మూర్‌టౌన్/బోధన్:ఆర్మూర్, బోధన్ పట్టణాల్లో శనివారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఈసందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఏఐపీఎస్‌యూ నాయకులు సాయికుమార్ శివాజీ, సురేందర్, భాను ఉన్నారు.